సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
సోమవారం 15 జూన్ 2026

## గోరంట్ల నారాయణ స్కూల్ విద్యార్థినికి.. ఇడుపుల పాయ లో సీటు

గోరంట్ల జూన్ 14 సీమ వార్త



గోరంట్లలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన కే . బిందు బాయి కి ఇడుపులపాయలోని ఐఐటి లో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ . గిరప్రసాద్ తెలియజేసారు. గత నెల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఈ విద్యార్థిని 600 కు గాను 586 సాధించింది. ఐఐటి లో సీటు సాధించినందకు విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

# భవిష్యత్తు ఆస్తి విద్యే!



.....విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలంలి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పేదల విద్యకు ప్రోత్సాహమివ్వాలన్నది నా తండ్రి ఎస్ఆర్ఆర్ ఆశయం

ఆయన పేరు మీద ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నాం

కూటమి రాకతో ప్రభుత్వ విద్యకు మహర్దశ : మంత్రి సవిత

ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యలో ప్రతిభ పురస్కారాల ప్రదానం

84 మంది విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు

టెన్త్ లో 580 మార్కులు సాధించిన 26 మందికి రూ.25 వేల చొప్పున.

ఇంటర్ లో 950 మార్కులు సాధించిన 59 మందికి రూ.50 వేల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాలు





## సవితమ్మ.... ఈ ప్రశ్నలకు జవాబేది..!!

ఇచ్చిన హామీలు నెరవేర్చలేదంటూ మంత్రి సవితమ్మకు.... మాజీమంత్రి ఉషశ్రీ సూటి ప్రశ్నలు.

నా ప్రశ్నలకు సమాధానం ఇస్తానంటే... ఎనీ ప్లేస్ చర్చకు నేను రెడీ.

అమ్మవారి పల్లెలో కాఫీ విత్ క్యాడర్ లో పాల్గొన్న... వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్.



పెనుగొండ జూన్ 14 సీమ వార్త.

గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండేళ్లు పూర్తయిన ఇంతవరకు ఆ హామీలను నెరవేర్చలేకపోయారని నెరవేర్చినట్టు ఆధారాలు చూపిస్తామంటే చర్చలకు ఎక్కడికైనా వస్తానని మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ మంత్రి సవితమ్మకు సవాలు విసిరారు. పెనుకొండ మండల కేంద్రంలోని మునిమడుగు గ్రామ పంచాయతీ అమ్మవారి పల్లి గ్రామం లో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి (కాఫీవిత్ కేడర్) - మిగతా3లో



## ‘కాపునాడు’చే.... బలిజ బిడ్డలకు సత్కారం..!!

....పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.

....బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి.

....విద్యార్థులకు ఉన్నత విలువలు భవిష్యత్ కార్యాచరణ గురించి దిశానిర్దేశం చేసిన ముఖ్య అతిథులు.

....బలిజ విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆనంద భాష్పల మధ్య ఘనంగా జరిగిన ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం.

--- ఇటికింటి మహేష్ కాపునాడు సత్యసాయి జిల్లా అధ్యక్షులు.

... హాజరైన.. మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ, పూల పాండురంగయ్య, తొట్ల గంగాధర్, గవ్వల శ్రీనివాసులు, సురేష్.



# కొత్త ఓటర్ లిస్ట్ ను సరిచూసుకోండి.

.... మార్పులు, చేర్పులు, డబుల్ ఎంట్రీలు తొలగింపు ప్రక్రియ ప్రారంభం.

.... బిఎల్ఓ లను సంప్రదించండి, ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వండి, ఓటు హక్కు కొనసాగించుకోండి.

.... తాసిల్దార్ మధు నాయక్ స్పష్టం.

గోరంట్ల జూన్ 14 సీమ వార్త.



ఓటరు జాబితా ప్రత్యేక పునఃపరిశీలన కోసం మండల వ్యాప్తంగా బిఎల్ఓ లకు ఓటర్ల జాబితాను అందజేసామని మార్పులు చేర్పులతోపాటు కొత్త ఓటర్లు ఫామ్ 6 ద్వారా కోటకు పొందవచ్చని, డబ్బులు ఎంట్రీలో ఉంటే తొలగించబడతాయని తాసిల్దార్ మధు నాయక్ తెలిపారు.సర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా మరియు నవీకరించేందుకు చర్యలు చేపట్టబడుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి డిఎల్ఓ లు వచ్చి ఏనుమేరేషన్ ఫారం ఈ ఎఫ్ అందజేస్తారని తెలిపారు. ప్రజలు అందరూ డిఎల్ఓ లకు సహకరించి, ఫారమ్‌లను పూర్తి చేసి సమర్పించాలన్నారు.

**ప్రధాన ఉద్దేశ్యాలు:**

-డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింప,కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు,ఓటరు జాబితా ఖచ్చితత్వం పెంపు, బి ఎల్ ఓ లు ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన వివరాలు అందించాలని, కుటుంబ సభ్యులందరి ఫోటోలు మరియు అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. పేరు లేకుంటే ఫార్మ్ 6 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. వివరాలలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే బి ఎల్ ఓ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**ముఖ్యమైన తేదీలు:**

15 జూన్ 2026 నుండి 14 జూలై 2026 వరకు ఇంటింటి సర్వే ఉంటుందని, 21 జూలై 2026 -- ముసాయిదా ( డ్రాఫ్ట్) ఓటరు జాబితా ప్రచురణ, 20 ఆగస్టు 2026 వరకు అభ్యంతరాలు మరియు సూచనల స్వీకరణ చేపడుతున్నట్లు తెలిపారు.22 సెప్టెంబర్ 2026 -- తుది (ఫైనల్ ) ఓటరు జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితా వివరాలను ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ లేదా జశీవతీం.వషఙ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. సమాచారం కోసం: టోల్ ఫ్రీ నంబర్ 1950 ను సంప్రదించాలని కోరారు.

# పర్యాటక కేంద్రమైన కటారు పల్లెకు బస్సులు నడపాలి... గ్రామస్తులు..

గాండ్లపెంట జూన్ 14 సీమ వార్త....:

ప్రముఖ కవి యోగివేమన సమాధిని ప్రతిరోజూ వందలాదిగా దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నడపాలని కటారుపల్లి గ్రామస్తులు మరియు ఇక్కడికి వచ్చే పర్యాటకులు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కదిరి డిపో,మదనపల్లె ఒకటి డిపో అధికారులకు పత్రికా ప్రకటన ద్వారా తెలపాలని కోరారు. గత వందల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన పేరు కలిగి ఉన్న యోగివేమన సమాధిని ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా ఇటీవల అభివృద్ధి చేసింది. యోగివేమన ఉత్సవాలను కూడా అతి వైభవంగా జరిపించారు అయితే ప్రశాంతంగా ఉన్న సుందర ప్రదేశాన్ని తిలకించేందుకు వెళ్లే పర్యాటకులకు,విద్యార్థులకు వేమన సమాధి వద్దకు వెళ్లేందుకు రవాణా సౌకర్యము లేక పర్యాటక ప్రాంతము బోసిపోయి వెలవెలలాడుతుంది. అనేక లక్షల రూపాయల



కటారుపల్లెకి బస్సు సౌకర్యం కల్పించాలని విలేకరులతో మాట్లాడుతున్న గ్రామస్తులు..

ఖర్చు చేసి అభివృద్ధి పదంలో పయనించాలని పర్యాటక ప్రాంతాన్ని దర్శించుకునే భాగ్యం చాలా మందికి కలగపోవడం విచారకరమైన విషయం. కావున కదిరి, మదనపల్లి ఆర్టీసీ డిపోల వారు ఈ విషయముపై స్పందించి వెంటనే కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నుండి కటారు పల్లె, తిమ్మమ్మ మర్రిమాను వరకు బస్సు సర్వీసులను ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలలో అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంతానికి వెళ్లే పర్యాటకులకు, భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పిస్తే వేలకోట్లలో అభివృద్ధి చేసిన ఈ ప్రాంతాన్ని ఇంకా బాగా అభివృద్ధి చెంది వీటి చరిత్ర ప్రాముఖ్యత అధిక సంఖ్యలో విద్యార్థులకు, మేధావులకు తెలుసుకొనే వీలుంది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని విశ్రాంతి ఉద్యోగులు, వృద్ధులు, దర్శించుకోలేకపోతున్నారు. అయితే ప్రస్తుతం మదనపల్లి ఒక డిపో నుంచి బస్సు తిమ్మమ్మ మర్రిమాను నుండి కదిరికి తిరుగుతుందని ఆ సర్వీసును కటారు పల్లెలోనికి వెళ్లే ఏర్పాటు చేయాలని తాము మదనపల్లి డిపో మేనేజర్ గారికి తెలుపుకున్నామని అయితే వారు స్పందించలేదని తెలిపారు. వెంటనే ఈ విషయం పై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకొని బస్సు సర్వీసు నడపాలని ఆ గ్రామస్తులు కేవీ రమణ రెడ్డి ,వి కృష్ణారెడ్డి, నాగమునిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వేమప్రసాద్ తదితరులు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే.

..... ఏపీడబ్ల్యూ జెయఫ్ ప్రధాన ధ్యేయం.. రేపటి రామాంజనేయులు

....ఏపీడబ్ల్యూ జెయఫ్ తాడిపత్రి నియోజకవర్గ నూతన కమిటి ఏంపిక

....అధ్యక్షుడిగా కన్నా, ప్రధాన కార్యదర్శి కత్తి రామాంజినేయులు

....జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కోసం ఏపీడబ్ల్యూ జెయఫ్ పోరాడుతుంది..రేపటి రామాంజినేయులు

తాడిపత్రి జూన్ 14 సీమ వార్త:





జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా పని చేస్తామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు స్పష్టం చేశారు. తాడిపత్రి నియోజకవర్గం ఏపిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడిపత్రిలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు షఫీ, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా వై.కన్నా (వార్త)ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కత్తి రామాంజినేయులు (ఐన్యూస్) రమేష్ బాబు (బీ.ఆర్.కే), దాసరి పుల్లయ్య(సూర్య) పీరా సాహెబ్(జేఎన్ఆర్ న్యూస్)లుగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శు, ట్రెజరర్, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల పేర్లు కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షఫీ, రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నట్టు తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్య అందించాలన్న లక్ష్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. అలాగే హెల్త్ ఇన్యూరెన్స్ కు సంబంధించి ప్రీమియం చెల్లింపు అంశాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటితో పాటు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పెన్షన్ సౌకర్యం కోసం కూడా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర స్థాయిలో పోరాడుతోందన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ విషయంలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఏపీడబ్ల్యూజేఎఫ్ ముందుగా స్పందిస్తోందన్నారు. భవిష్యత్ లో మరింత బలంగా పని చేస్తుందని రేపటి రామాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, 6టీవీ ఛానెల్ స్టాఫ్ రిపోర్టర్ డాక్టర్ సూర్య, కవి, సీనియర్ పాత్రికేయులు ఉద్దండం చంద్రశేఖర్, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జయప్రకాష్ పాల్గొని ప్రశంగించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది జీవితములో తీపి గుర్తు

- రిటైర్డ్ హెడ్మాస్టర్ పుల్లారెడ్డి

ధర్మవరం రూరల్ జూన్ 14 సీమవార్త :





పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది జీవితంలో ఒక తీపు గుర్తుగా మిగిలిపోతుందని ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్ పుల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి 1996-97 సంవత్సరమునకు సంబంధించిన 120 విద్యార్థులు పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత విద్యార్థులను కలవడం అనేది నా జీవితంలో మరుపురాని రోజు అని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మీరు చదువుకున్న చదువును సేవా కార్యక్రమాలు కూడా ఉపయోగించాలని, పేద విద్యార్థులను ఆదుకునేలా తమ వంతు సహాయ సహకారాలను అందించినప్పుడే మీరు చదువుకున్న వాటికి ఒక సార్ధకత లభిస్తుందని తెలిపారు. ఇంతటి కార్యక్రమాన్ని ఎంతో కష్టముతో, శ్రమతో ఒకే వేదిక మీదకు పూర్వ విద్యార్థులు రావడం అనేది ఆశ మాస పని కాదు అని, ఇందుకు కృషి చేసిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ కార్యక్రమానికి నాతోపాటు అప్పట్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించడం అనేది మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం 18 మంది ఉపాధ్యాయులను, రిటైర్డ్ హెడ్మాస్టర్ పుల్లారెడ్డిని ఘనంగా పూర్వ విద్యార్థులు సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి గురువులు మాకు బోధించిన చదువులోనే జీవితాన్ని తెలుసుకున్నామని, ఈ రకంగా గురువులను సన్మానించడం మాకెంతో సంతోషంగా ఉందని, జీవితములో మరుపురాని రోజు అని వారు తెలిపారు. తదుపరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని వారు ఆనందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 120 మంది పూర్వ విద్యార్థులతో పాటు అప్పట్లో పనిచేసిన ఉపాధ్యాయులు సుధాకర్ ,వెంకటప్ప, రామకృష్ణ, నబి రసూల్, కొండారెడ్డి, పెద్దారెడ్డి, అశ్వత్థ నారాయణ రెడ్డి, వెంకటేశు, ఆంజనేయులు, కరుణ, సుబ్బా రత్నమ్మ షమీం, ప్రస్తుత హెడ్మాస్టర్ పద్మావతి, ప్రస్తుత ఉపాధ్యాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ



అమరాపురం జూన్ 14 సీమవార్త



మండల కేంద్రమైన అమరాపురంలోని మాజీ జడ్పీటీసీ టీడీపీ జిల్లా కార్యదర్శి నరసింహ మూర్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ సూచించారు. అదేవిధంగా నూతన వధూవరులు టిడిపి యువ నాయకుడు కేఎన్ఎమ్ సురేష్ కుమార్ యాదవ్ ,దివ్యలను టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తిల సమక్షంలో ఆశీస్సులు అందించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, రాజు, మాజీ డీలర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షానికి రైతులకు తీవ్ర నష్టం

మడకశిర జూన్ 14 సీమ వార్త



గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో రైతులు సాగుచేసిన పంటలకు తీవ్ర నష్టం సంభవించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షం పడటంతో తమ సాగుచేసిన పంటలు పూర్తిగా నీళ్ల పాలు కావడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పత్తి కుంట గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ గౌడ్ సాగుచేసిన 5 ఎకరాల మొక్కజొన్న పంట భారీ వర్షానికి కొట్టుకొని పోవడం జరిగింది అని రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అష్ట కష్టాలు పడి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయంలో అకస్మాత్తుగా వర్షం రావడంతో పంట పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని దీంతో తీవ్ర నష్టం సంభవించిందని రైతు లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

## తాడిపత్రిలో హెచ్ ర్ఏజె జాతీయ చైర్మన్ పర్యటన

- మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం: నందం నరసింహారావు

తాడిపత్రి, జూన్ 14, సీమ వార్త:



హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్ ర్ఏజె) జాతీయ చైర్మన్ డ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు నందం నరసింహారావు ఆదివారం తాడిపత్రి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఏజే అనంతపురం జిల్లా అధ్యక్షుడు మిద్దె నరసింహులు ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్‌కు ఘన స్వాగతం లభించింది. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమావేశంలో నందం నరసింహారావు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణ, మహిళల భద్రత, సామాజిక న్యాయం కోసం సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి హెచ్ఆర్ఏజే నిరంతరం కృషి చేస్తుందని, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో సంస్థ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సంస్థ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, ప్రజలకు న్యాయం అందించే దిశగా మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏజే ఉమెన్ ఫోర్స్ అనంతపురం అధ్యక్షురాలు జి.ఎస్. రేష్మ, జిల్లా ఉమెన్ ఫోర్స్ ప్రతినిధి షాహినా, తాడిపత్రి పట్టణ ఉమెన్ ఫోర్స్ అధ్యక్షురాలు శంషాద్ తదితరులు పాల్గొని జాతీయ చైర్మన్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

## సుండుపల్లెమ్మ కు ప్రత్యేక పూజలు హోమాలు

టి సుండుపల్లె, జూన్ 14 సీమ వార్త





మండల పరిధిలోని 600 సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామదేవత సుండుపల్లెమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మహేష్ వర్మ ప్రత్యేక అభిషేకం, హోమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అమ్మవారికి పాలు, పసుపు, కుంకుమ, పుష్పాలతో విశేష అభిషేకం నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేశారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమాలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సస్యశ్యామలత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హోమ కార్యక్రమం ముగిసిన తరువాత భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ, గ్రామదేవత సుండుపల్లెమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి భక్తుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ వర్మ, బీజేపీ నాయకులు రమణ గౌడ్, మానిగంటి నాగేశ్వరరావు, రెడ్డిచర్ల ప్రకాష్, ప్రసాద్,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం..

– రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ





ధర్మవరం రూరల్ జూన్ 14 సీమవార్త :

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని రోటరీ అధ్యక్షులు నాగభూషణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల కోట మున్సిపల్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు నాగభూషణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోటరీ క్లబ్ ద్వారా వందలాది మందికి కంటి ఆపరేషన్ లతో పాటు, ఉచితంగా అద్దాలు మందులు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో 92 మంది కంటి రోగులు రాగా అందులో కంటి వైద్య చికిత్సలు అందించిన తర్వాత 67 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు వై వెంకటేష్ జ్ఞాపకార్థం వీరి సతీమణి వై సరోజమ్మ, కుమారుడు వంశీకృష్ణ కోడలు శివజ్యోతి వ్యవహరించడం పట్ల వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం దాతను, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు జోనల్ ఇంచార్జ్ గురుప్రసాద్ లను రోటరీ క్లబ్ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయసింహ, కొండయ్య, సాంస్కృతిక మండలి అధ్యక్షులు శత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, జయచంద్ర, పెరుమాళ్ళ దాస్, మనోహర్ గుప్తా, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

నల్లమాడ:జూన్14(సీమ వార్త ):



స్థానిక మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో ఆదివారం నిర్వహించిన వైయస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ ఫైనల్ మ్యాచ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరై టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటను ప్రారంభించారు. అనంతరం ఫైనల్ మ్యాచ్ లో యన్.ఎనుములవారిపల్లి, నల్లమాడ జట్లు తలపడ్డాయి. దీంతో బ్యాటింగ్ చేసిన నల్లమాడ జట్టు లక్ష్యాన్ని చేదించి విజేతగా నిలిచింది. అలాగే మొదటగా బ్యాటింగ్ చేసి 90 పరుగులు సాధించి యన్.ఎనుములవారిపల్లి జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన విన్నర్స్ కు,రన్నర్స్ జట్లకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,జట్టు స్ఫూర్తి,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని,యువత శారీరకంగా,మానసికంగా దృఢంగా ఎదగడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విజేత, రన్నర్స్,స్పాన్సర్స్ అశోక్ కుమార్ రెడ్డి,అశోక్ కుమార్ యాదవ్,ఆర్గనైజర్లు రెడ్డి శేఖర్,త్రివేణ్ కుమార్,వివిధ గ్రామాల వైసిపి నాయకులు, క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా తాడిపత్రిలో అన్నదానం

– వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు వడ్డించిన అభిమానులు, టెక్ కళాశాల సిబ్బంది





తాడిపత్రి, జూన్ 14, సీమ వార్త:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆదివారం తాడిపత్రి పట్టణంలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమెరికాలో రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుగుతుండగా, ఇక్కడ తాడిపత్రిలో ఆయన అభిమానులు, టెక్ కళాశాల సిబ్బంది సేవా కార్యక్రమం చేపట్టారు. ఆశ్రమంలోని వృద్ధులకు, అనాథలకు స్వయంగా భోజనాలు వడ్డించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ, రమేష్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఆయన స్ఫూర్తితో పేదలకు, అభాగ్యులకు తమ వంతు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. రమేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, టెక్ కళాశాల సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ తనకల్లుకు ఘన విజయాలు...

– ట్రిపుల్ ఐటీ, ఆర్‌డీటీ అవకాశాలతో విద్యార్థినుల ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు.....

తనకల్లు, జూన్ 14 సీమ వార్తన్యూస్...





తనకల్లు మండల పరిధిలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) తనకల్లు ఈ విద్యా సంవత్సరంలో విశేష విజయాలను నమోదు చేస్తూ జిల్లాలోనే ఆదర్శ విద్యాసంస్థగా నిలిచింది. ముఖ్యంగా పాఠశాల ప్రిన్సిపాల్ అమీదాబి సమర్థ నాయకత్వం, ఉపాధ్యాయ బృందం అంకితభావం, సిబ్బంది సహకారం ఫలితంగా విద్యార్థినులు విద్యారంగంలో అద్భుత ప్రతిభ కనబరచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు.
ఈ విద్యా సంవత్సరంలో కేజీబీవీ తనకల్లుకు చెందిన విద్యార్థినులు శ్రావణి, ఎర్రగుడి దివ్య ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఒకే మండలానికి చెందిన ఇద్దరు బాలికలు ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం, అందులోనూ ఇద్దరూ కేజీబీవీ విద్యార్థినులే కావడం మండల ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ విజయం ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా మారింది.
అంతేకాకుండా ఇద్దరు విద్యార్థినులు ఆర్‌డీటీ సీట్లు సాధించగా, మరో నలుగురు విద్యార్థినులు ఒక్కొక్కరు రూ.40 వేల చొప్పున ఆర్‌డీటీ స్కాలర్‌షిప్‌లకు ఎంపిక కావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది. పేద కుటుంబాలకు చెందిన బాలికలు ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
సత్యసాయి జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి. వెంకటేశ్వరరావు మరియు గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనిత మాట్లాడుతూ కేజీబీవీ తనకల్లు విద్యార్థినులు సాధించిన విజయాలు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేజీబీవీ పాఠశాలలు తమ లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తున్నాయని, పేద బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు.
అలాగే ఏపీసీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలికల చదువు కోసం నిరంతరం కృషి చేస్తున్న కేజీబీవీ సంస్థలు తమదైన శైలిలో విజయకేతనాన్ని ఎగురవేస్తున్నాయని, ఈ ఫలితాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.
ఈ విజయాల వెనుక ప్రధాన పాత్ర పోషించిన ప్రిన్సిపాల్ అమీదాబి సేవలను అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, క్రమశిక్షణతో కూడిన బోధన విధానం, విద్యా ప్రణాళికల సమర్థ అమలు ద్వారా పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయినీలు, సిబ్బంది సమన్వయంతో విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయగలిగారని అభినందించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమీదాబి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ సరైన మార్గదర్శకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి ఉంటే అత్యున్నత విజయాలను సాధించవచ్చని అన్నారు. విద్యార్థినులు సాధించిన ఫలితాలే తమకు, తమ పాఠశాలకు నిజమైన గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
విద్యార్థినుల ఈ విజయాలు కేజీబీవీ తనకల్లు పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ ప్రతిభకు కొదవ లేదని మరోసారి నిరూపించాయని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# యోగా కు అడ్డా చిత్రావతి గడ్డ..!!

.....చిత్రావతి హారతి ఘాట్ వద్ద ఘనంగా యోగా పోటీలు.

..... డిఆర్డిఏ పిడి నరసయ్య, జిల్లా క్రీడా అధికారి కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

పుట్టపర్తి జూన్ 14:సీమ వార్త





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రసిద్ధ చిత్రావతి హారతి ఘాట్ వద్ద ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులైన యోగా ట్రైనర్ ఆధ్వర్యంలో స్థానికులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం సాధన చేశారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు పిలుపునిచ్చారు. పవిత్రమైన చిత్రావతి నది తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ యోగా సాధన కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నరసయ్య,జిల్లా క్రీడా అధికారి కిషోర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిస్వార్థముతో, ఐక్యత ఉన్నప్పుడే బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం అవుతాయి..

– కైపా ద్వారకనాథ శర్మ

ధర్మవరం రూరల్ జూన్ 14 సీమవార్త





నిస్వార్థముతో ఐక్యత ఉన్నప్పుడే బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం అవుతాయని కైపారక నాథ శర్మ, ముఖ్య అతిథులు దేశాయి పనిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయంలో బ్రాహ్మణ కుటుంబీకులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్, డీఎస్సీలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను వారు పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులలో కైప వజ్ర నగేశ్వర్ శర్మ, ఉదయ్ సాత్విక్, ఇంటర్మీడియట్ లో జ్ఞాన శ్రీత, డీఎస్సీలో అష్టకళ శ్రావణి, అదేవిధంగా డీఎస్సీలో మంచి ప్రతిభ ఘనపరిచి ఉపాధ్యాయులుగా ఎంపికైన చీపాటి శివతేజ లను ఘనంగా సన్మానించారు. తదుపరి ద్వారక నాథ్ శర్మతోపాటు ముఖ్య అతిథులు మాట్లాడుతూ బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించడానికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నిస్వార్థపుతో బ్రాహ్మణ కులస్తులు ముందుకు వెళితే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ద్వారా బ్రాహ్మణులు తమ జీవన విధానమును అభివృద్ధి చేసుకొని అవకాశం ఉందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు యువతి యువకులను స్థానం కల్పించినప్పుడే మంచి గుర్తింపు, మంచి ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. బ్రాహ్మణుల అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమని, ఒకే తాటిమీద నిలబడాలని తెలిపారు. ఇకనుంచి బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించడమే మా లక్ష్యము అని తెలిపారు, బ్రాహ్మణ విద్యార్థులు సంకల్పము, లక్ష్యంతో ముందుకు వెళితే విజయం తప్పక లభిస్తుందని తెలిపారు. బ్రాహ్మణులకు చదివే మూలాధారమని, ఆ చదువును నిర్లక్ష్యం చేయకుండా ముందుకు సాగితే సుఖవంతమైన జీవితం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మంజునాథ్, గ్లామర్ సురేష్, ట్రాన్స్పోర్ట్ రవి, కరణము నరసింహమూర్తి, మునిపల్లి జైసింహ, సుధీర్ శర్మ, చంద్రమౌళి శర్మ, రాజశేఖర్ శర్మ, రాఘవ తో పాటు మహిళలు కూడా పాల్గొన్నారు.

## ఈనెల 17 నుంచి పులగూరపల్లిలో కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు

నల్లమాడ:జూన్14 (సీమ వార్త ):



శ్రీ సత్యసాయి జిల్లా, నల్లమాడ మండలంలోని పులగూరపల్లి గ్రామంలో ప్రసిద్ధ కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17వ తేదీ నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయని ముజావర్లు వలి సాబ్,పీరా సాహెబ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 17న స్వామి వారి ప్రథమ దర్శనం,18న స్వామివారి నిత్య పూజ నివేదన,19న అగ్నిగుండం ఏర్పాటు,20న స్వామి వారిని నిలుపుట, 21న స్వామివారి నిత్య పూజ నివేదన,22న ఐదో సరిగెత్తు, 23న స్వామివారి నిత్య పూజ నివేదన,24న ఏడో చిన్న సరిగెత్తు రాత్రి దేవుని మెరువణి,25న స్వామివారిని నిత్య పూజ నివేదన విడిదినం,26న స్వామి వారి గ్రామోత్సవం,పెద్ద సరిగెత్తు రాత్రికి దేవుని మెరువణి, అగ్నిగుండం ప్రవేశం,27న స్వామి వారి అగ్నిగుండం ప్రవేశం సాయంత్రం జలది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు మండలంలోని నలుమూల గ్రామాల నుంచి కూడా భక్తులు,ప్రజలు తరలి వస్తారని ఆ గ్రామస్తులు, ముజావర్లు తెలిపారు.

## తిప్పారెడ్డిపల్లెలో కరెంటు కొరత స్పందించని అధికారులు

యాడికి జూన్ 14 ( సీమ వార్త )





యాడికి మండలం తిప్పారెడ్డి పల్లి గ్రామంలో గత మూడు రోజుల నుంచి విద్యుత్ సప్లై నిలిచిపోవడం వలన తాగునీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు
అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేకపోయింది మంచి నీటి కోసం ఎడ్లబండ్లు వేసుకుని యాడికి ప్రాంతం కొచ్చి మంచినీళ్లు తీసుకు వెళ్తున్నారు వర్షం వచ్చి కరెంటు లేనప్పుడల్లా గ్రామ ప్రజలంతా ఇదే ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు ఏఈ మరియు లైన్మెన్ మొబైల్ ఫోన్స్ స్విచ్ ఆఫ్ చేశారు దయచేసి ఇకనైనా ఉన్నతాధికారులు గ్రామ ప్రజలపై దృష్టి నుంచి కరెంటు కొరతను నీటి కొరతను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# తోలు బొమ్మలాటలో ప్రతిభ కనపరుస్తున్న యువ కళాకారిణి కండే చక్రికా.

ధర్మవరం జూన్ 14సీమ వార్త ;

ధర్మవరం పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవ పురంలో నివసిస్తున్న రామాంజనేయులు కృష్ణవేణి ల కుమార్తె ఖండే చక్రికా తోలుబొమ్మలాట కళాకారునిగా మంచి గుర్తింపు పొందుతోంది. అతి చిన్న వయసులోనే చదువుతోపాటు తోలుబొమ్మలాట లో కళాకారునిగా మంచి గుర్తింపు రాణించడం శుభదాయకం. ఆరు సంవత్సరాల వయసులోనే తన తల్లిదండ్రుల వద్ద ఈ సాంప్రదాయకళాకారునిగా నేర్చుకోవడం ప్రారంభించింది. తల్లిదండ్రులు కూడా ఈ వృత్తిని అవలంబించడం వల్ల కర్ణాటక, తమిళనాడు, , ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తన ప్రదర్శన ఇవ్వడం జరిగింది. గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా ప్రదర్శనలు ఇస్తూ కళా నైపుణ్యము, ఆత్మవిశ్వాసము, క్రమశిక్షణతో సృజనాత్మక తో పాటు భారతీయ సాంస్కృతిక వారసత్వం పై ఘాడమైన గౌరవాన్ని పెంపొందించుకున్నదని తల్లిదండ్రులు తెలిపారు. పదవ తరగతిని ధర్మవరంలోని



కాకతీయ విద్యా నికేతన్ లో చదువుకొని, అక్కడ కూడా చదువులో మంచి ప్రతిభ కనపరచడం జరిగింది. అంతేకాకుండా ప్రముఖుల నుండి ఆమె అభినందనలు కూడా అందుకోవడం జరిగింది. మహానాడు కార్యక్రమంలో రెండు రోజులపాటు తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అలాగే వివిధ సంస్థల ద్వారా అనేక అవార్డులను బహుమతులను సొంతం చేసుకున్నది.



అంతేకాకుండా తన వృత్తిని మరికొంతమంది చిన్నారులకు మార్గదర్శనం చేస్తూ వారికి నేర్పిస్తున్నది. ఈ వృత్తి అంతరించిపోకుండా భవిష్యత్తులో కూడా తాను తప్పక అందిస్తానని చక్రికా తెలిపింది. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, అధికారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి**

ధర్మవరం రూరల్ జూన్ 14 సీమవార్త :

విద్యాహక్కు చట్టం సెక్షన్ నుండి 23(1) మార్పు చేయాలని అదే సందర్భంలో ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రామకృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా.. పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ టెట్ అర్హత సాధించాల్సిందేనని తీర్పు చెప్పిందని తెలిపారు. 2028 ఆగస్టు 31 తేదీ వరకు టెట్ అర్హత సాధించడానికి అవకాశం ఇస్తామని తెలిపిందని తెలియజేశారు. అప్పటికే



30 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన వారు కూడా టెట్ రాయాలంటే చాలా ఆందోళనతో ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు యొక్క ఆందోళన దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి విద్యాహక్కు చట్టం 23(1) లో సవరణ చేసే ప్రయత్నం చేయాలని, అప్పటి లోగా ప్రభుత్వ ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించడానికి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి తీసుకోవాలని కోరారు. అందుకే ఉపాధ్యాయుల్లో ఉన్న ఆందోళన ను గమనించిన యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ విద్యా హక్కు చట్ట సవరణ కోసం, ప్రత్యేక టెట్ నిర్వహణ కోసం ఆందోళన కార్యాచరణ ప్రకటించిందని తెలిపారు. టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని కోరుతూ కార్యాచరణ లో జూన్ 10 నుండి 12 వరకు పాఠశాల విద్యాశాఖ అధికారులకు ప్రాతినిత్యాలు చేయడం,జూన్ 13 నుంచి 16 వరకు రాష్ట్రంలో ఉన్న అందరూ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, మంత్రులకు ప్రాతినిధ్యం చేయడం,జూన్ 30వ తేదీ ఒకరోజు మండల కేంద్రాల్లో నిరసన దీక్ష, జూలై రెండవ తేదీ జిల్లా స్థాయిలో ఒకరోజు నిరాహార దీక్షలు,జూలై 15 రాష్ట్రస్థాయి నిరాహార దీక్ష చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.భూతన్న, జిల్లా కోశాధికారి సి .లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్స్ సి.తాహిర్వలి, ఎం.మేరీ వరకుమారి, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి సుధాకర్ జిల్లా కార్యదర్శులు పి.అమర్ నారాయణరెడ్డి డీ.,నరసింహప్ప, ఎం .బాబు, నాగేంద్రమ్మ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిర్రాజు కాలనీలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం.

**- నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**ధర్మవరం జూన్ 14,సీమ వార్త ;** ధర్మవరం పట్టణంలోని గిర్రాజు కాలనీ, 32వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవిఎ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, స్థానిక వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవానికి ముందు గిర్రాజు కాలనీలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడమే తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజలకు నాణ్యమైన



సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిర్రాజు కాలనీలో గత కొంతకాలంగా లో వోల్టేజ్, తరచూ ఫ్యూజ్ బ్లోన్ అవ్వడం, ఓవర్‌లోడ్ కారణంగా విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతం ఇప్పటివరకు ఒకే 100 కే వి ఏ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ పొందుతుండేదని, ఆ ట్రాన్స్‌ఫార్మర్‌పై 453 సేవల భారం పడటంతో సమస్యలు ఏర్పడినట్లు వివరించారు.

ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా 233 సేవలు నేరుగా లబ్ధి పొందుతున్నాయని, అందులో 178 గృహ వినియోగ సేవలు, 12 వాణిజ్య సేవలు, 3 పవర్‌లూమ్ సేవలు, 30




హ్యాండ్లూమ్ సేవలు ఉన్నాయని మంత్రి వివరించారు.
అలాగే ధర్మవరం అభివృద్ధికి అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు చెన్న ఆదినారాయణ, అంబటి సతీశ్, రాజా రెడ్డి, తాతిరెడ్డి సాయి, పాపన్న, కుంచేపు నారప్ప, రంగం శ్రీనివాసులు, రఘు, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో సాహసం: కడుపుపై బైక్స్, చేతులపై కార్లు.. రికార్డ్ బ్రదర్స్ విన్యాసాలు







**- అయాన్ తైక్వాండో రికార్డ్ స్టంట్స్: 4.6 సెకన్లలో 100 బైక్స్, 16 నిమిషాల్లో 100 కార్లు**

తాడిపత్రి, జూన్ 14, సీమ వార్త: తాడిపత్రి పట్టణంలో స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో, అయాన్ తైక్వాండో అకాడమీ నిర్వహించిన గ్రాండ్ రికార్డ్ స్టంట్ ఈవెంట్ ఆదివారం తాడిపత్రిలోని కృష్ణాపురం 0 రోడ్ సమీపంలో సంచలనం సృష్టించింది.

'రికార్డ్ బ్రదర్స్'గా పేరుగాంచిన సి. సాయి నరసింహ రెడ్డి (లక్కీ), సి. గౌతమ్ కుమార్ రెడ్డి (విక్కీ) చేసిన సాహసోపేత విన్యాసాలకు ప్రేక్షకులు నివ్వెరపోయారు.
రికార్డ్ స్టంట్స్: సి. గౌతమ్ కుమార్ రెడ్డి (విక్కీ) తన కడుపుపై 100 బైక్స్ వెళ్లే స్టంట్‌ను కేవలం 4.6 సెకన్లలో పూర్తి చేసి ఔరా అనిపించారు. సి. సాయి నరసింహ రెడ్డి (లక్కీ) తన చేతులపై 100 కార్లు వెళ్లే స్టంట్‌ను 16 నిమిషాల్లో విజయవంతంగా పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ రికార్డుల కోసం ఇద్దరూ గత ఆరు నెలలుగా కఠోర సాధన చేశారని, శారీరక, మానసిక దృఢత్వంతో సిద్ధమయ్యారని నిర్వాహకులు తెలిపారు. మాస్టర్ తైక్వాండో సాయి అందించిన శిక్షణ, ప్రోత్సాహం ఈ విజయాల వెనుక ఉందన్నారు.

కార్యక్రమానికి తాడిపత్రి రూరల్ సీఐ శ్రీ శివగంగాధర్ రెడ్డి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ ఆనంద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, 'అలీ రోధం' యూట్యూబ్ టీం, అనంతపురం జిల్లా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శివయ్య, మాస్టర్ తైక్వాండో సాయి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. యువత క్రీడలపై దృష్టి సారించి క్రమశిక్షణతో ఎదగాలని అతిథులు సూచించారు. లక్కీ, విక్కీ సాధించిన ఈ ఘనత తాడిపత్రికి, అనంతపురం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. స్టంట్స్ సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. సీఎంఆర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య బృందం, అంబులెన్స్, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికాలో ఘనంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

**- కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య కేక్ కట్ చేసిన కొనుదుల రమేష్ రెడ్డి**

తాడిపత్రి జూన్ 14, సీమ వార్త:



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అమెరికాలో అత్యంత ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరయ్యారు. "హ్యాపీ బర్త్డే " బ్యానర్లు, రంగురంగుల బెలూన్లతో అలంకరించిన వేదిక వద్ద అందరి సమక్షంలో రమేష్ రెడ్డి కేక్ కట్ చేశారు. వేడుకకు హాజరైనవారంతా రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి పార్టీ కోసం చేస్తున్న కృషిని, నిబద్ధతను పలువురు కొనియాడారు. అమెరికాలో స్థిరపడిన తెలుగువారు, వైసీపీ అభిమానులు కలిసి ఈ వేడుకను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.

## తాడిపత్రిలో బీజేపీ బీఎల్ఏ-2ల సమావేశం: ఎస్.ఐ.ఆర్.పై దిశానిర్దేశం

**- మోదీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లండి: టీటీపీ చైర్మన్ సుమంత్ రెడ్డి**




తాడిపత్రి, జూన్ 14, సీమ వార్త:

భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గ బీఎల్ఏ-1 అంకాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఎల్ఏ-2ల సమావేశం నిర్వహించి ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అంకాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 15 నుంచి జులై 14 వరకు ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తరఫున నియోజకవర్గ బీఎల్ఏ-2లు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. మోదీ పథకాల ప్రచారమే లక్ష్యం: ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీ టీటీపీ చైర్మన్ శ్రీ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన దేశ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఎల్ఏ-2లపై ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి. ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, ఎస్.ఐ.ఆర్. జిల్లా కన్వీనర్ బి. మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, సీనియర్ నాయకులు సింగిరి లక్ష్మీనారాయణ, రజక సెల్ డైరెక్టర్ వై. రామాంజనేయులు, మండలాధ్యక్షులు, టోలీ సభ్యులు, బీఎల్ఏ-2లు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాల కోసం... గ్రామ సమితులు కృషి చేయాలి.

**....గోరంట్లలో ఘనంగా గ్రామ వికాస్ - గ్రామ సమితుల జిల్లా సమ్మేళనం**

**---ఆదర్శ గ్రామాల నిర్మాణమే లక్ష్యం -- గ్రామ వికాస్ జిల్లా సమ్మేళనంలో పిలుపు"**





, గోరంట్ల, జూన్ 14:సీమ వార్త

గ్రామ వికాస్ జిల్లా గ్రామ సమితుల జిల్లా సమ్మేళనం ఆదివారం గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. గ్రామ వికాస్ శ్రీ సత్యసాయి జిల్లా సంయోజక్ డాక్టర్ బి. దేవరాజ్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ప్రముఖులు దినేష్ కుమార్, గ్రామ వికాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయోజక్ తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని గోపూజతో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామ సమితులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సేవా, స్వచ్ఛత, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, పరస్పరం అనుభవాలను పంచుకున్నారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛ భారత్, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా గ్రామ సమితుల సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ సంయోజక్ వీరబ్రహ్మయ్య, ప్రాంత విద్యా సంస్కార ప్రముఖ్ గంగులప్ప, విభాగ్ చంద్రశేఖర్, అశోక్ జీ, లక్ష్మణ్ జీ, హరినాథ్ రెడ్డి, శంకర్, సాయినాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటేష్, సూరి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ, మండల, ఖండ, జిల్లా స్థాయి గ్రామ వికాస్ జట్ల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శ.

- విషాదంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పిన మంత్రి సత్యకుమార్ యాదవ్ .
- పెన్నబోలు నారాయణమ్మ, గుద్దిటి అనిల్ కుటుంబాలను పరామర్శించిన మంత్రి.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్.





**ధర్మవరం జూన్ 14 సీమ వార్త :**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆదివారం సాయంత్రం ధర్మవరం పట్టణంలో రెండు విషాద కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మొదటగా రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం కన్వీనర్ పెనుబోలు విజయ్ భాస్కర్ రాయల్ మాతృమూర్తి శ్రీమతి పెనుబోలు నారాయణమ్మ ఈ నెల 11వ తేదీన పరమపదించిన విషయం తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ , వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణమ్మ గారి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన మంత్రి , వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచిస్తూ వారికి ఓదార్పు కలిగించారు. అనంతరం ధర్మవరం పట్టణంలోని పీఆర్టీ స్ట్రీట్‌కు చెందిన తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడు, పార్టీ నాయకులు గుద్దిటి అనిల్ కుమార్ శనివారం అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని, మంత్రి సత్యకుమార్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనిల్ కుమార్ అకాల మరణం తీవ్ర విషాదకరమని పేర్కొన్న మంత్రి , ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ,కుటుంబంలో ప్రియమైన వారిని కోల్పోవడం కుటుంబాలకు తీరని లోటుఅని, ఈ దుఃఖాన్ని మాటల్లో తగ్గించలేమని కానీ ఈ కష్టసమయంలో మేమంతా మీకు అండగా ఉంటాం అని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిట్టూరి వారి షాదీ వలిమా కి హాజరైన వైసిపి యాడికి మండలం కన్వీనర్

**యాడికి జూన్ 14 ( సీమ వార్త )**



యాడికి మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన షేక్ ఫకృద్దీన్, షేక్ మురాద్ బి గార్ల కుమారుడు షేక్ షేక్షావలి వలిమా కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ యాడికి మండల కన్వీనర్ వీ. సంజీవ రాయుడు గారు,వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా బీసీ కార్యదర్శి తలారి నాగేష్, రామసుబ్బయ్య, కొండాపురం రామాంజినేయులు, కరీముల్లా పాల్గొనడం జరిగింది.

## మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**టి సుండుపల్లె జూన్ 14 సీమ వార్త**

2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు మండల ప్రాథమిక పాఠశాల నందు ప్రస్తుత మండల కార్యదర్శి అమ్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, రాయచోటి రీసన్ చైర్మన్ శివ గంగి రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, రాయచోటి ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ బాబు రెడ్డి, సుండుపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 రవి నాయక్, ప్రస్తుత రాయచోటి మానవతా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, కడప టౌన్ మానవతా అధ్యక్షులు సాంబశివ రెడ్డి, పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ సుండుపల్లె మానవతా శాఖ చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందినది కావున కొత్త కార్యవర్గము కూడా ఇలాగే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా లక్ష్మయ్య నాయుడు ,సహాయ కార్యదర్శిగా భీమ్లా నాయక్, ఈసీ ఎమర్జెన్సీ సురేష్ ఆచారి,ఈసీ ఎడ్యుకేషన్ శంకర్ నాయక్ ,ఈసీ మెడికల్ శివారెడ్డి ,ఈసీ అవేర్నెస్ నాగయ్య ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో సుండుపల్లె మానవతా కన్వీనర్ కృష్ణంరాజు డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి రెడ్డప్ప నాయుడు శ్రీధర్ రెడ్డి మరియు మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్భీత పాత్రికేయ రత్న' అవార్డుతో జర్నలిస్ట్ హోన్నురస్వామి కి సత్కారం

- సూర్య న్యూస్ కన్నడ వార్షికోత్సవం

**బళ్లారి, జూన్14 సీమవార్త:**

నగరంలోని బాలా హోటల్‌లో 'సూర్య న్యూస్ కన్నడ' మీడియా సంస్థ ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవం, సన్మాన కార్యక్రమంలో, వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులను ఘనంగా సత్కరించారు. 'సూర్య న్యూస్ కన్నడ' సంపాదకులు హేమంత్ రాజ్ ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. సమాజంలోని వివిధ రంగాలలో సేవలందించిన ప్రతిభావంతులను గుర్తించి, సత్కరించడం ద్వారా కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా, సామాజిక స్పృహతో కూడిన జర్నలిజం, ప్రజాహిత పోరాటాలు మరియు నిరంతర మీడియా సేవలకు గాను పేరుగాంచిన 'సింధూర్ భారత్ వీక్లీ' సంపాదకులు హోన్నురస్వామి కె.టి.కి ప్రతిష్టాత్మకమైన "ఫియర్‌లెస్ రిపోర్టర్ రత్న" (నిర్భీత పాత్రికేయ రత్న) అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. అవార్డు స్వీకరించిన హోన్నురస్వామి కె.టి. మాట్లాడుతూ, "మీడియా రంగంలో నిజాయితీ, ధైర్యం మరియు ప్రజా నిబద్ధతను పాటిస్తూ, ప్రజల గొంతుకగా జర్నలిజాన్ని తీర్చిదిద్దడంలో 'సూర్య న్యూస్ కన్నడ' గొప్ప పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా సంపాదకులు హేమంత్ రాజ్ ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మీడియా రంగానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తున్నారు. నా సేవలను గుర్తించి, నాలాంటి సాధారణ పాత్రికేయుడికి 'నిర్భీత పాత్రికేయ రత్న' అవార్డును అందించడం నా బాధ్యతను మరింత పెంచింది. ఈ గౌరవాన్ని నేను ప్రజా సేవకు, నిజాయితీకి మరియు జర్నలిజం విలువలకు అంకితం చేస్తున్నాను," అని తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సోమసముద్రం శ్రీ జగద్గురు కొట్టూరు స్వామి శాఖా మఠానికి చెందిన శ్రీ ఎం.ఎన్. ప్రసాద్ లింగ మహాస్వామి, శ్రీధరగడ్డె శ్రీ జగద్గురు కొట్టూరు స్వామి సంస్థాన శాఖా విరక్త మఠానికి చెందిన శ్రీ మరికొట్టూరు దేవర్ తమ దివ్య సాన్నిధ్యాన్ని అందించారు. బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ పి. గాదెప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని, బళ్లారి జి.హెచ్. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ జి.కె. స్వామి ప్రారంభించారు. బళ్లారి తాలూకా పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ శ్రీధర్ మఘకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బళ్లారి మాజీ మేయర్ మరియు ప్రస్తుత సభ్యురాలు శ్రీమతి వీ. రాజేశ్వరి సుబ్బరాయుడు, ద్రీ న్యూస్ ఎడిటర్ అరుణ్ భూపాల్, సినిమా డైరెక్టర్ కృష్ణమోహన్ శెట్టి మరియు సూర్య న్యూస్ కన్నడ ఎడిటర్ హేమంత్ రాజ్ ,కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సంగనకల్లు విజయ్, సిద్దేష్, ఈరన్నగౌడ్, ఇషాక్, ధనంజయ, ఎం.జి. కనక మరియు పలువురు ప్రముఖులు హొన్నూరస్వామి కె.టి. ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# నిజమైన ఓటర్లకు ఓటు హక్కు కల్పిద్దాం.

.... హిందూపురంలో "సర్" పై ప్రత్యేక సమగ్ర సవరణ ప్రోగ్రాం.

.... చురుగ్గా పాల్గొందాం...బిజెపిని బూత్ స్థాయిలో బలోపేతం చేద్దాం.

.... ముఖ్యఅతిథిగా పాల్గొన్న... బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్.

.... పాల్గొన్న బిజెపి నాయకులు... రమేష్ రెడ్డి, రవితేజ రెడ్డి, మేడి కుర్తి హరి, అమర్, రమణమూర్తి.

**హిందూపురం జూన్ 14 సీమ వార్త.**






ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం హిందూపురంలో విజయవంతం చేయాలని ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ ఇంచార్జ్ రవితేజ రెడ్డి బూత్ ఏజెంట్ల సమావేశంలో తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హిందూపురం కెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎస్ఐఆర్ అసెంబ్లీ ఇన్చార్జ్ బిజెపి యువజన రాష్ట్ర అధికార ప్రతినిధి రవితేజ రెడ్డి అధ్యక్షతన బిఎల్ఎ 2 ఎస్ఐఆర్ వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి, మేడిగుర్తి హరి,రమణమూర్తి,అమర్ దేవేంద్ర,ఆదర్శ్ కుమార్, పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేస్తూ రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పనిచేస్తూ, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి క్రియాశీలక రాజకీయాలు చేయాలని ప్రతి ఒక్కరూ మీ పోలింగ్ బూత్ పూర్తిగా అవగాహన చేసుకుని ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు భారత ఎన్నికల కమిషన్కు సహకరించి నకిలీ ఓట్లను గుర్తించి భావి భారత విలువలతో కూడిన నిజమైన ఓటరు జాబితా తయారు అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బూత్ ఏజెంట్లకు సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి, 2002 మరియు 2025 ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ గురించి, మూడు రకాల మ్యాపింగ్ గురించి, కొత్త ఓటర్ల నమోదు గురించి ఇలా అనేక విషయాలు గురించి సుదీర్ఘంగా విశ్లేషించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు స్టేట్ సెల్ కన్వీనర్ టీ కే బాబు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, బిజెపి మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు భాగ్యలక్ష్మి గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహమూర్తి,చిలమత్తూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు,హరినాథ్ రెడ్డి, ఎం అశోక్ కుమార్, మహిళా నాయకురాలు భారతి, హసీనా, అంజనమ్మ, శంకరమ్మ, నాగమణి, వరలక్ష్మి, రామలక్ష్మి,ఉషా రెడ్డి ,పద్మమ్మ, నాగేంద్ర,ఆవులప్ప, గోవిందా, గోవింద్రెడ్డి, చంద్రాయుడు, పాపన్న, లక్ష్మీనారాయణ, కిష్టప్ప, సునీల్,సాయి, మారుతి ,మణికంఠ, రవి, రమేష్, దత్తు, అనిల్, నాగేష్,చౌడప్ప ,మూర్తి, పాత లింగ ,రామాంజనేయులు, హరి, రాఘవేంద్ర, సూర్య ,హనుమంతప్ప, జగప్ప, శివప్ప, డాలేశ్వర్ ,అశ్వర్థ, బాబు, జనార్ధన్, యుగంధర్, నాగరాజు, రోహిత్, మురళి మరియు పెద్ద ఎత్తున బిఎల్ఎ 2 బూత్ ఏజెంట్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మంత్రి సత్యకుమార్‌తో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భేటీ.

- ఆరోగ్య సేవల బలోపేతమే లక్ష్యశీ.
- మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.
- మడకశిరలో మెరుగైన వైద్య సేవల కోసం కీలక చర్చ.
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యం- మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాజు.

**ధర్మవరం జూన్ 14 సీమ వార్త :**



మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఆదివారం సాయంత్రం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో వైద్య మరియు ఆరోగ్య సేవలకు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి తో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్యుల కొరత, అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, అత్యవసర వైద్య సేవల బలోపేతం, మందుల సరఫరా, గర్భిణీలు మరియు బాలింతలకు మెరుగైన వైద్య సేవలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మడకశిర నియోజకవర్గంలోని పీహెచ్‌సీలు (ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణతో పాటు ఆధునిక వైద్య పరికరాల అందుబాటు పెంచాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కోరారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల బలోపేతానికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ--పట్టణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సేవల వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుర్గం రక్తదాతలకు అవార్డులు

**కళ్యాణదుర్గం, జూన్ 14 సీమవార్త**




ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన సేవలో విశిష్ట సేవలు అందించిన సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఘనంగా సత్కరించింది. ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన రక్తదాతలు, సంస్థలు అత్యధికంగా దాదాపు 12 అవార్డులు అందుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా దుర్గం రక్తదాతల సంఘం అధ్యక్షుడు లయన్ కంబాల తిమ్మారెడ్డిని పలువురు అభినందించారు. రక్తదాన సేవల్లో విశేష కృషి చేస్తున్న దుర్గం రక్తదాతల సంఘంతో పాటు రాష్ట్రంలో అత్యధిక రక్త నిల్వలను సమకూర్చిన ఎస్ఆర్సీ సంస్థను ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ఓం శాంతి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, రాధాస్వామి ఆశ్రమం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అట్లీస్ట్ సంస్థలకు కూడా అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల మాట్లాడుతూ, జిల్లాలో రక్తదాన సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా రక్త కొరత తలెత్తకుండా మరింత ఉత్సాహంతో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని, ప్రతి రక్తనిధిలో తగిన నిల్వలు ఉండేలా కృషి చేసి అనేక మంది ప్రాణాలను కాపాడాలని పిలుపు నిచ్చారు. రక్తదాన సేవల ద్వారా అనంతపురం జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొన్న సంస్థలు, ప్రతినిధులకు షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్, పీటీసీ ప్రిన్సిపాల్ మల్లికార్జున శర్మ, ఇండియన్ ఎలక్ట్రాన్ సొసైటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మోహన్ కృష్ణ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# సమస్త గాండ్ల తెలికుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేపీ.కుమార్







...ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత.

....రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా దూలం లలితమ్మ.

....ఉపాధ్యక్షురాలిగా విష్ణు మాత

యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాల ఆదినారాయణ, కార్యదర్శిగా గాండ్ల జయంత్.

విజయవాడ, జూన్ 14 సీమ వార్త

రాష్ట్రస్థాయిలో నూతనంగా ఆవిర్భవించిన సమస్త గాండ్ల తెలికుల ప్రజా సంక్షేమ సంఘం (ఎస్ జి టి పి ఎస్ఎస్) రాష్ట్ర నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా కేపీ.కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకులు గిరి శ్రీనివాస్ నేతృత్వంలోని ప్రజా జేఏసీ పిలుపు మేరకు గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం హోటల్ సన్ స్క్వేర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సమస్త గాండ్ల తెలికుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు రాష్ట్ర కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా వాకాటి హరికృష్ణ(తిరుపతి)ను, ప్రధాన కార్యదర్శిగా బత్తిన సత్యనారాయణ (అనకాపల్లి) ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కార్య నిర్వాహకవర్గంలో భాగంగా కేపీ.కుమార్ కు అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర సంఘంలో ఉపాధ్యక్షుడిగా ప్రాతినిధ్యం దక్కింది. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణకు, రాష్ట్ర నాయకులు గిరి శ్రీనివాస్, ఏజీటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు చిగిచెర్ల నాగరాజు, జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల నరసింహుడు, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మికి కేపీ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కులస్తుల అభ్యున్నతికి, సంక్షేమానికి, విద్య, రాజకీయ, సామాజిక రంగాల్లో ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా దూలం లలితమ్మ(అనంతపురం)ను, ఉపాధ్యక్షురాలుగా విష్ణు మాత(శ్రీ సత్య సాయి జిల్లా), యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాల ఆదినారాయణ (సలకం చెరువు), రాష్ట్ర కార్యదర్శిగా గాండ్ల జయంత్ (సత్య సాయి జిల్లా)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమకు ప్రాతినిధ్యం కల్పించిన రాష్ట్ర నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# యువకుడి హత్య కేసును ఛేదించిన మోకా పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్టు:కారు మరియు మొబైల్ ఫోన్ల స్వాధీనం

బళ్లారి, జూన్14 సీమవార్త: ౧

తాలూకాలోని శివపుర - తంబళ్ళి గ్రామాల సమీపంలోని ఎల్ఎల్‌సి కాలువ వద్ద ఒక వ్యక్తిని హత్య చేసిన కేసును మోకా పోలీసులు ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. విద్యానగర్ నివాసి అయిన హంపనగౌడ (46) జూన్ 8న మోకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ప్రకారం, జూన్ 7 రాత్రి 7:12 గంటల నుండి జూన్ 8 ఉదయం11గంటల మధ్య, దుండగులు పాటిల్ బసవనగౌడను హత్య చేసి, శివపుర-తంబ్రళ్ళి గ్రామాల సమీపంలోని నిర్జన ప్రదేశంలో ఎల్ఎల్‌సి కాలువ వద్ద అతని మృతదేహాన్ని దహనం చేయడానికి ప్రయత్నించారు. దీనికి సంబంధించి, మోకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ డా. సుమన్ డి. పెన్నేకర్ ఎఏస్పీ ఎన్.నవీన్ కుమార్ పర్యవేక్షణలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సిరుగుప్ప సబ్-డివిజన్ డీఎస్పీ మల్లేష్ కూనబెవు దర్యాప్తు అధికారి అయిన పి.డి. హళ్ళి సర్కిల్ సిపిఐ టి. సుభాష్ చంద్ర నాయకత్వంలో ఈ బృందం కార్యాచరణ చేపట్టింది. దర్యాప్తులో భాగంగా, ఈనెల13న వై. దొడ్డబసవనగౌడ (36), శ్వేత (30), ఎం.పి. విజయ్ (23) అనే ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేశారు. విచారణలో





హత్యకు గురైన పాటిల్ బసవనగౌడ వరుసకు వదినయ్యే కావ్యకు సెల్ ఫోన్ లో అశ్లీల సందేశాలు పంపేవాడని, లైంగిక వేధింపులకు గురిచేస్తూ వేధించేవాడని అనేకసార్లు హెచ్చరించినా తన వైఖరిని మార్చుకోక పోవడంతో తన భర్తకు విషయం తెలిపింది. దీంతో పాటిల్ బసవనగౌడను కావ్య తో మాట్లాడుకుందాం రా అని పిలిచారు. దీంతో. ఘటనా స్థలానికి వచ్చిన పాటిల్ బసవన గౌడను కావ్య భర్త దొడ్డ బసవనగౌడ, కావ్య, సోదరుడు విజయ్ లు కలిసి బసవన గౌడ గొంతు కి తాడు బిగించి హత్యచేశారు. అనంతరం సాక్షాధారాలు లభించకూడదని బసవన గౌడ మృతదేహాన్ని ఘటనా స్థలం నుంచి మరొకచోటకు తరలించి మృతదేహంపై పెట్రోల్ వేసి తగలబెట్టారు. అనంతరం నిందితులు పరారైనట్లు జిల్లా ఎస్పీ సుమన్ పనేకర్ ప్రకటనలో తెలిపారు. నిందితులు ఉపయోగించిన కారు, మూడు మొబైల్ ఫోన్లను వారి నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కేసును వేగంగా ఛేదించిన అధికారులు, సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ అభినందించారు.

# 'కాపునాడు'చే.... బలిజ బిడ్డలకు సత్కారం..!!







పుట్టపర్తి, జూన్ 14: సీమ వార్త.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బలిజ సామాజిక వర్గ విద్యార్థులకు పుట్టపర్తి పట్టణంలో ఘనంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పదవ తరగతిలో 450 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ నేతృత్వంలో ఈ సన్మాన వేడుక అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీనాక్షమ్మ సమ్మిలిత వికాస కేంద్రం చైర్మన్ రవికాంత్ రమణ, కాపునాడు రాయలసీమ అధ్యక్షులు శ్రీ పూల పాండురంగయ్య,జనసేన పార్టీ నాయకులు తోట్ల గంగాధర్, మరియు పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేకపోయినా, ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా బలిజ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు కాపునాడు సంస్థ తరపున ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో పాటు ఉన్నత చదువులకు ఉపయోగపడేలా నగదు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. స్వసమాజానికి చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇలాంటి ఆర్థిక భరోసా ఇవ్వడం వల్ల వారి భవిష్యత్తుకు ఎంతో ఊతం లభిస్తుందని, సమాజ సేవలో కాపునాడు ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో
కాపునాడు పెనుగొండ హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు చందూరి నరేంద్ర రాయల్, నా= మహేష్ కుమార్, బలిజ విశ్వనాథ్ కదిరి గవ్వల శ్రీనివాసులు, రమేష్ బాబు, కొనకం పుల్లయ్య, కైవారం రవి ధర్మవరం బలిజ సంఘం అధ్యక్షులు శ్రీరాములు పాలగిరి నాగభూషణ, శంకర చిన్న రాయల్ ప్రవీణ్ హరీష్ గాజుల కార్తీక్ పుట్టపర్తి గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో మహిళలకు అవగాహన సదస్సు

- ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ ఆరోహణరావు

తాడిపత్రి, జూన్ 14, సీమ వార్త:



తాడిపత్రి పట్టణ పరిధిలోని 13వ వార్డులో ఆదివారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణ సీఐ ఆరోహణరావు, ఎస్ఐ దయాకర్ రెడ్డి మరియు 13వ వార్డు మాజీ కౌన్సిలర్ రంగనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా సీఐ ఆరోహణరావు మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. ప్రమాద సమయంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. డయల్ 100 నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో వార్డుకు చెందిన సుమారు 80 మంది మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఆస్తి విద్యే...!!

పెనుకొండ : జూన్ 14 సీమ వార్త

విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలానికి చేరుకోగలమని, సామాజిక, రాజకీయ గుర్తింపూ లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా పేదల విద్యకుప్రోత్సాహిస్తున్నామన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతోనే అన్ని విధాలా గుర్తింపు లభించడమే కాకుండా పేదరికాన్ని సులభంగా అధిగమించొచ్చునన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి పేరు మీద ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ స్థాపించి విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహమిస్తున్నామన్నారు. ఏటా ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మార్కులే ముఖ్యం కాదని, నైతిక విలువలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. కురుబలు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ బోధన**

రా.ష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగం గాడిన పడిందని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాణులతో అత్యుత్తమ బోధన అందిస్తున్నారన్నారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ రూ.15 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు. ఎంజేపీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ రాణించేలా స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ షూట్లు కూడా ఇస్తున్నామన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ వంద రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల కంటే అత్యధిక ఫలితాలు సాధించారనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో రక్షణతో కూడిన అత్యుత్తమ బోధన అందిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**84 మంది విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు**

తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా రాయలసీమకు చెందిన 84 మంది కురుబ, కురుమ, కురవ విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలకు మంత్రి సవిత అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి, టెన్త్ లో 580 మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులకు రూ.25 వేల చొప్పున రూ. 6.50 లక్షల నగదు పురస్కారాల అందజేశారు. ఇంటర్ లో 950 మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు రూ. 50 వేల చొప్పున రూ.29.50 లక్షలు అందజేశారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు కూడా అందజేస్తున్నామన్నారు. తన తండ్రికి విద్య అంటే ఎంతో మక్కువని, అన్ని దానాల్లో కంటే విద్యాదానం గొప్పదని భావించేవారని, అందుకే ఆయన పేరు మీద చదువులో రాణించే పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు తల్లిదండ్రులు దైవ స్వరూపాలని పేర్కొంటూ, విద్యార్థులతో మంత్రోచ్ఛరణాల తమను కన్నవారి కాళ్లు కడిగించారు. ప్రతిభ పురస్కారాల ప్రదానం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, విద్యార్థులు, వారి తల్లిండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సవితమ్మ.... ఈ ప్రశ్నలకు జవాబేది..!!



-మొదటిపేజీ తరువాయి



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ మంత్రి సవితకు చాలెంజ్ చేస్తూ రెండేళ్ల కాలంలో అన్ని చేశామని ఛాలెంజ్ చేస్తున్నారు కదా..?? నియోజక వర్గ యువతకు రెండేళ్ల కాలంలో ఎంతమందికి నిరుద్యోగ భృతి ఇచ్చారు..??? రైతులకు రెండేళ్లలో రైతు భరోసా ఎన్నిసార్లు ఇచ్చారు..??దీపం పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామన్నారు కదా రెండేళ్ల కాలంలో ఆరు సిలిండర్లు ఇవ్వాలి, నాలుగు సిలిండర్లు ఇచ్చినట్టు నిరూపించగలవా...??తల్లికి వందనం మేము ఇచ్చేశాం అంటున్నారు కదా...?? రెండేళ్లలో ఎన్నిసార్లు ఇచ్చారు...??నీకు 1500 నీకు 1500 నీకు 1500 అని ప్రతి ఆడబిడ్డకు హామీ ఇచ్చారు కదా... మొత్తం కూడితే సంవత్సరానికి 18000 అవుతుంది, రెండేళ్ల కాలంలో ఎంతమందికి ఆడబిడ్డ నిధి ఇచ్చారో.. చెప్పే ధైర్యం ఉందా..?? అని అన్నారు. వీటన్నిటినీ మేము నెరవేర్చమని చెప్పగలిగితే మీరుఏ ప్లేస్ చెప్పినా సరే చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఉషశ్రీ చరణ్ గారు మంత్రి సవితమ్మకు చాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు